

# పై వాడి దయ

జగన్నాథంగారు వ్యాపారం పని మీద కలకత్తా వెళుతున్నారు. ఇంట్లో భార్య రోహిణి ఒక్కర్తేవుంటే బెంగ పెట్టుకుంటుందని పనిమనిషిని తోడు పడుకోబెట్టుకోమని జాగ్రత్తలు చెపుతూ బయలుదేరారు ట్రైనుకి టైమవుతుంటే.

ఆయన తిరిగి వచ్చేటప్పటికి ఎలాగూ వారం రోజులు పడుతుంది కాబట్టి ఒక్కర్తే వుంటే బాగా బోరుగా వుంటుందనీ, తన పాత ప్రియుడు రమేశ్ ని వెంటనే బయలుదేరి రమ్మని, తన భర్త ఇంట్లోంచి బయట అడుగు పెట్టీపెట్టగానే పనిమనిషితో కబురు పంపించింది. కానీ రమేష్ బయటికి వెళ్లడంవల్ల అతని రూమ్మేట్ తో రోహిణిగారు మాట్లాడే పని వుందన్నారు అర్జంటుగా రమ్మన్నారని చెప్పి గోడకి కొట్టిన బంతిలా తిరిగివచ్చి విషయం చెప్పింది. రోహిణి, రమేష్ ఈ రోజు రాకపోతే ఉన్న వారంరోజులలోనూ ఒక రోజు అనవసరంగా వేస్టైపోతుందని, ఇంకో స్టాండ్ బై ప్రియుడైన రాజాకి కబురుపెట్టడం, ఇలాంటి అవకాశాల కోసమే కాచుక్కూర్చునే అతగాడు వెంటనే వచ్చి వాలడం జరిగిపోయాయి.

రాజా రోహిణీ ఇద్దరూ మంచి పారవశ్యంలో వుండగా తలుపు తట్టిన చప్పుడైంది. ఎవరా వచ్చింది అని కంగారుపడుతూ రాజాని పైనున్న అటకపైకి ఎక్కి దాక్కోమని చెప్పి, రోహిణి వెళ్లి తలుపు తీసేటప్పటికి ఎదురుగా రమేష్.

రూమ్ కి వచ్చేటప్పటికి రోహిణి పంపిన కబురు విని, ఆగలేక ఇంకొక్క నిముషం కూడా వేస్టు చేయడం ఇష్టంలేక ఆఘమేఘాల మీద వచ్చానన్నాడు రమేష్.

ఇద్దరూ లోపలికి వచ్చి ఆనంద రసగంగలో మునిగితేలుతూ వుండగా మళ్లీ తలుపుచప్పుడైంది. ఇప్పుడింకెవరైవుంటారబ్బా అనుకుంటూ రమేష్ని మంచం క్రింద దాచి వెళ్లి తలుపుతీసింది రోహిణి.

జగన్నాథంగారు లోపలికొస్తూ, రైలు రెండు గంటలు లేటు. ఎలాగూ స్టేషన్ దగ్గరే కాబట్టి ఆ రెండుగంటలు ఇంట్లోనే గడుపుదాం అని చెప్పి వచ్చేశానన్నారు. 'మంచిపని చేశారు' అంటూ రోహిణి మంచి నీళ్లు పట్టుకొచ్చి ఇచ్చింది.

అవి తాగి స్థిమితపడి కూర్చున్న తరువాత 'అడగడం మరిచిపోయాను. మళ్లీ వెనక్కి రావడం మంచిదే అయ్యింది నీకు కలకత్తా నుంచి ఏం తెమ్మంటావు' అని అడిగాడు జగన్నాథంగారు.

మంచి బెనారస్ సిల్కు చీరలు తెమ్మంది రోహిణి. ఆయన అలవాటుగా ఆ పై వాడి దయుంటే అలాగే తెస్తానన్నారు.

వీలుంటే ఒక రవ్వల నెక్లెస్ కూడా తెమ్మంది. అది కూడా ఆ పైవాడి దయుంటే అలాగే తెస్తానన్నారు.

ఒక మంచి ఖరీదైన మేకప్ బాక్స్, లేటెస్టు మోడల్ లో తీసుకురమ్మంది రోహిణి.

ఆ పైవాడి దయుంటే అలాగే తెస్తానన్నారు జగన్నాథంగారు.

ఇంతలో పైన అటక మీదున్న రాజా దబ్బున క్రిందకు దూకి 'ఏంటండీ ఇందాకటి మంచి చూస్తున్నాను. ఏం తెమ్మని చెప్పినా అన్నీ నా మీదకే తోసేస్తున్నారు. కాని ఆ మంచం క్రింద వున్నవాడిని పూర్తిగా వదిలేశారు. కొంత ఖర్చు అతని మీద కూడా వేయాల్సిందే' అన్నాడు.

—ఎస్.వెంకట్ రావ్

# ఎవరో వస్తారని

అది ఒక రామరాజ్యంలో రాకాసిలోయ ప్రక్కన ఉన్న హింసానగర్. ఆ ఊర్లో అదొక సినిమా థియేటర్ కాంపౌండ్. ఆ కాంపౌండ్ లో ఒక పోలీసు కానిస్టేబులు.

"అమ్మ లమ్డికే ఎక్కడికిరా పరుగు తియ్ బయటికి తియ్" అని కాలరు పట్టుకొని ఓ పన్నెండేళ్ళ కుర్రాడిని గుంజాడు కనకయ్య పి.సి.

"లేదుసార్ ఏమీ దొరకలేదు" దిక్కుమొగం వేశాడు కుర్రాడు. "అబద్ధాల నాకొడకా" అంటూ ఒక్కటి అంటించాడు లాఠీతో కనకయ్య ఆ కుర్రాడ్ని.



"ఒకటే పర్సు దొరికింది సార్ ఐదు రూపాయలున్నాయి సార్, రెండు రోజుల్నుండి భోజనం లేదు సార్ వదిలేయండి సార్" అన్నాడు దీనంగా కాలరుమీద చెయ్యిని విడిపించుకొంటూ.

"ఇలా ఇవ్వుబే" అని అయిదు రూపాయలూ లాక్కొని జేబులో పెట్టుకుంటూ వెళ్ళబోతున్న కనకయ్యకు బ్లాకుటిక్కెట్ల బాబూరావు కనిపించాడు.

"ఏరా ఎలావుంది గిరాకీ?" పరామర్శించాడు కనకయ్య నవ్వుతూ

"ఎలాగున్నా నీకివ్వడం తప్పదుకదా ఇంత" అంటూ పాతిక రూపాయలు చేతిలో పెట్టాడు బ్లాకు టిక్కెట్ల బాబూరావు.

"ఒరి నీయువ్వ నీకెంత పొగరు పెరిగిపోయిందిరా" అనుకుంటూ జేబులో డబ్బులు కుక్కుకుంటూ వెళ్ళిపోయాడు కనకయ్య.

రాజధానిలోని మెహబూబ్ కీ మెహందీ సెంటరు మ తలదన్నే వీధిలో నడుస్తున్నాడు పాపారావు. ఎవరో ఆడాళ్లు బయటకొస్తున్నారు చేతిలో